## ఏపీ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కు ఘనంగా సన్మానం చేసిన ఎస్ఎండి.బషీర్ అహ్మద్, షేక్.అబ్దుల్ హాఫీస్.







**పాములపాడు నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):**-పాములపాడు మండలంలోని, టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండి.బషీర్ అహ్మద్, తెలుగు యువత పాములపాడు మండల ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫిజ్ లు నూతనంగా ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపికైన మౌలానా ముస్తాక్ అహమ్మద్ కు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండి.బషీర్ అహ్మద్, పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫీస్ మాట్లాడుతూ మౌలానా ముస్తాక్ అహ్మద్ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం చాలా కష్టపడడం జరిగిందన్నారు. ఆయన పోయిన వైసీపీ ప్రభుత్వంలో ప్రజా ఉద్యమాలు చేసి, చాలాసార్లు అరెస్టు కావడం జరిగిందన్నారు. ఆయన ఉద్యమాలను పోలీసులు, ఇతర పార్టీ నాయకులు అడ్డుకున్న ఎక్కడ కూడా వెనకడుగు వేయకుండా ముందడుగు వేసి, తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన మైనార్టీ నాయకుడు అన్నారు. ఆయన సేవలను గుర్తించి నామినేటెడ్ పదవి రావడం గొప్ప విషయం అన్నారు. అనంతరం ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కు పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫిజ్, టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండీ.బషీర్ అహ్మద్ (హాఫీసాబ్), ఇతర నాయకులు సుభాన్ మౌలానా, ముర్తుజావలి, ఆర్.ఎం.పి డాక్టర్ మొహమ్మద్ ఖాసిం, శివరామిరెడ్డి, ఇతర నాయకులు కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### కన్నుల పండుగ అయ్యప్ప పూజలు




**వెలుగోడు నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):** వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో శ్రీ అంకాల పరమేశ్వరి మాత దేవాలయం నందున కార్తిక పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో అయ్యప్ప స్వామి అభిషేకం , దీపోత్సవ కార్యక్రమం , జ్వాలాతోర్ణ కార్యక్రమం అంకాల పరమేశ్వరి దేవస్థానం కమిటీ బుడ్డా శేషారెడ్డి గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృత కార్యక్రమాలు ఘనంగా జరిగినాయి. అనంతరం సుమారు 1000 మంది పైగా అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులకు అన్నప్రసాద పంపిణీకార్యక్రమాలు నిర్వహించారు.

## మహానందీశ్వర స్వామి సన్నిధిలో కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**మహానంది, నవంబర్ 15 ,(రిపబ్లిక్ న్యూస్ ):**

మహానందీశ్వర స్వామి సన్నిధిలో కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది శుక్రవారం పూజలు నిర్వహించారు. మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు స్వామి అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.



# మహానందిలో కన్నుల పండుగగా కోటి దీపోత్సవం

### భక్తులతో కిటకిటలాడిన మహానంది

### - జ్వాలా తోరణం దర్శనం సకల పాపహరణం

### - కోటి దీపోత్సవం పూజలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**మహానంది, నవంబర్15,(రిపబ్లిక్ న్యూస్)**రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని శుక్రవారం రాత్రి జ్వాలాతోరణం, కోటి దీపోత్సవం కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, మహానంది ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ముందుగా శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి దంపతులకు రుద్రాభిషేకం, కుంకుమార్చన పూజల అనంతరం స్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను జ్వాలాతోరణం వద్దకు తీసుకొచ్చారు. వేదపండితులు రవిశంకర్ అవధాని ఆధ్వర్యంలో శాస్రోక్త పూజల తర్వాత జ్వాలాతోరణం వెలిగించారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో కోటి దీపోత్సవం పూజలను నిర్వహించారు. దీప పూజలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి కార్తిక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈఓ ఎరమల మధు, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**భక్తులతో కిటకిటలాడిన మహానంది**

కార్తీక పౌర్ణమి సందర్భంగా మహానంది భక్తులతో కిటకిటలాడింది. శ్రీ కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామి వారి దర్శనానికి ఉచిత దర్శనం ద్వారా వెళ్లే భక్తులకు సుమారు మూడు గంటలకు పైగా సమయం పట్టింది. వేలాది మంది



భక్తులు రావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. ధ్వజస్తంభం నుంచి ప్రధాన ఆలయం వరకు క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఈవో నల్లకాలువ శ్రీనివాస రెడ్డి ఆలయంలో దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.






# నవనందుల ప్రాశస్త్యాన్ని దేశవ్యాప్తంగా తెలియజేయాలి

**మహానంది, నవంబర్ 15(రిపబ్లిక్ న్యూస్):**

కార్తీక పౌర్ణమి సందర్భంగా నంద్యాల జిల్లాలోని నవనందుల ఆలయాలను సందర్శించే కార్యక్రమంలో భాగంగా ప్రదక్షిణ కార్యక్రమం శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. నంద్యాల పట్టణంలోని ప్రథమనంది ఆలయం నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిర్వాహకులు ఎంపీ శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి స్వామి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాధా మనోహర్ దాస్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. నవనందుల పుణ్యక్షేత్రాల ప్రాశస్త్యాన్ని అందరికీ తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాధా మనోహర్ దాస్ తెలిపారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని మొదటిసారి నంద్యాల జిల్లాలో ప్రారంభమైన నవనందుల ప్రదక్షిణ యాత్రలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ధర్మానికి ప్రతీకగా నందిని చెప్తారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా హిందువుల్లో ఐక్యత వస్తోందన్నారు. నిర్వాహకులు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ నవ నందుల ప్రాశస్త్యాన్ని దేశ వ్యాప్తంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా కేరళ రాష్ట్రానికి చెందిన కళాకారులు ప్రదర్శించిన వాయిద్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి.





# గిరిజనులు వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

### -జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

**మహానంది ,నవంబర్15,(రిపబ్లిక్ న్యూస్ )**

గిరిజన రైతులు వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది చెంచులక్ష్మి గూడెంలో జన్ జాతీయ గౌరవ దివాస్ సందర్భంగా గిరిజన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటకు సంబంధించిన యాజమాన్య పద్ధతుల గురించి, సాంకేతిక సలహాల గురించి, ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిస్తామన్నారు. మంచి రకాలను సాగు చేసి అధిక దిగుబడులను పొందాలని తెలిపారు. అనంతరం మినుము - వి.బి. ఎన్ 8 రకం నాలుగు కేజీల మినీ కిట్ల విత్తనాల 25 ప్యాకెట్లలను ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ మేనేజర్ మోహన్ రాజ్, మార్కెటింగ్ ఆఫీసర్ మహేష్, గ్రామ



వ్యవసాయ సహాయకులు వసుంధర, రాజేశ్వరి,గిరిజన రైతులు పాల్గొన్నారు.

# శాంతి సాధనకు సైన్స్ !

శాంతియుత జీవనాన్ని, స్థిరమైన అభివృద్ధిని మానవ ప్రపంచం కోరుకుంటుంది. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతితో పుష్కలమైన ఉపాధి అవకాశాలతో -ఆకలిచావులు లేని ప్రపంచాన్ని సమాజం ఆకాంక్షిస్తున్నది. ఆ లక్ష్యసాధనకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర దేశాలతో కలిసి అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని ప్రపంచదేశాలు గుర్తించాయి. సంయుక్తంగా పరిశోధనలు నిర్వహించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడం ప్రపంచదేశాలకు అనివార్యం, అవసరం.

పారిశ్రామిక విప్లవం అనూహ్య సంపద సృష్టించింది. దీంతో పారిశ్రామిక సంస్థలు పరిశోధనలపై దృష్టి సారించి -అవసరమైన నిధులు కేటాయించాయి. ఈ కారణంగా 19వ శతాబ్దం ప్రారంభం నాటికి శాస్త్ర పరిశోధనలు అన్ని దేశాలలో ఊపందుకున్నాయి. శాస్త్రవేత్తలు వారి వారి దేశాలలో జాతీయ అకాడమీలను ఏర్పాటుచేసి -ఇతర దేశాల అకాడమీ గ్రూపులతో అంతర్జాతీయ సంఘంగా ఏకీకృతమయ్యారు. పరస్పర సహకారం,

సమన్వయంతో పరిశోధనలు నిర్వహించారు. ప్రపంచ యుద్ధాల కాలంలో చీలిపోయివున్న ప్రపంచ దేశాలు అభద్రతాభావంతో శాస్త్రవేత్తల సంఘాలను ప్రోత్సహించలేదు కానీ, రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అంతర్జాతీయ సంఘాలు తిరిగి పునరుద్ధరించబడి, క్రియాశీలకపాత్ర పోషిస్తున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపాఖండంలోని 12 దేశాల శాస్త్రవేత్తలు కలసి సంయుక్తంగా అంతర్జాతీయ అణు పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పాలని సంకల్పించారు. అణు పరిశోధనలను -మానవజాతి అభివృద్ధి లక్ష్యాల వైపు తరలించాలని యూరప్ శాస్త్రవేత్తలు భావించారు. ఐక్యరాజ్యసమితి, దాని అనుబంధ సంస్థల సహకారంతో స్విట్జర్లాండ్ లో %జజు=చీ(జశీఅంవఱశ్రీ జుబతీశీజ్ఞువఅ జూశీబతీ శ్రీఖ =వఎష్ట్రవతీఎష్ట్రవ చీబఎశ్రీఖుఅతీ%)ను స్థాపించారు. ప్రపంచ యుద్ధాలకు ప్రధాన కారణమై -యూరప్‌కు భారీ నష్టం కలిగించిన పశ్చిమ జర్మనీ, ఇటలీలు కూడా %జజు=చీ% స్థాపనకు మద్దతు తెలిపి, వ్యవస్థాపక సభ్యులుగా చేరాయి. నేడు %జజు=చీ% ప్రపంచంలోనే అతిపెద్ద పరిశోధనా సంస్థలలో ఒకటి. ప్రపంచ యుద్ధాల ఫలితంగా ఐరోపా దేశాలలో వేళ్లూనుకున్న రాజకీయ వైరాలను, వైషమ్యాలను తొలగించి -ఐరోపా ఐక్యతకు విజ్ఞాన శాస్త్రం ఇలా ప్రముఖ పాత్ర పోషించింది.

సైన్సు సంఘాల అంతర్జాతీయ కౌన్సిల్ 1957ను అంతర్జాతీయ జియో ఫిజిక్స్ సంవత్సరంగా ప్రకటించి ప్రపంచంలోని 67 దేశాల భాగస్వామ్యంతో భూగోళ వ్యవస్థపై పరిశోధనలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో పరస్పరం విరోధించుకునే అమెరికా, రష్యాలు ఇతర దేశాలతో కలిసి అంటార్కిటికా ట్రీటికి అంగీకారం తెలిపాయి. అగ్రదేశాల మధ్య కుదిరిన ఈ సంచలనాత్మక ఒప్పందం ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా రష్యాల తొలి ఆయుధ నియంత్రణ ఒడంబడికగా గుర్తింపు పొందింది. ఈ ఒప్పందం శాస్త్ర సాంకేతిక అభివృద్ధితో పాటుగా -ప్రపంచంలో శాంతి నెలకొంటుందనే ఆశావాదాన్ని మానవ సమాజంలో చిగురింప చేసింది. కౌన్సిల్ శాస్త్రవేత్తల క్రియాశీలక పాత్ర అగ్రరాజ్యాల సానుకూల వైఖరికి ప్రధాన కారణం.

అమెరికా అధ్యక్షుడు జాన్ కెనెడి నేతృత్వంలో 1961లో ప్రారంభించిన అమెరికా జపాన్ సైన్సు సహకార కమిటీ కార్యకలాపాల్లో మొదట కొంత జాప్యం జరిగినా, ఆ తరువాత-రెండు దేశాల శాస్త్రజ్ఞులు, పరిశోధకుల క్రియాశీలక భాగస్వామ్యంతో జోరందుకున్నాయి. వాతావరణం, సాంకేతిక శాస్త్రం, వైద్య రంగాలలో సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని, పరిశోధనా రంగంలో పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగాలని ప్రాథమికంగా ప్రతిపాదించారు. భూకంపాలను ముందుగానే గుర్తించే విధానాలపై పరిశోధనలు, ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధికి చికిత్స, నివారణకు పరిశోధనలు అమెరికా, జపాన్ శాస్త్రవేత్తలు ప్రారంభించారు. 1988లో ప్రారంభమైన అమెరికా జపాన్ సంయుక్త కార్యాచరణ కమిటీ (%జీుజుఖఅ జీశీఅత్ ఔశీతీఎఱఅస్త్ర-నాఎజవశ్రీ జశీఎఎఱవవ (జీఔుజ%)) పరిశోధనా భాగస్వామ్యాన్ని వేగవంతం చేసి -అద్భుతమైన విజయాలను సాధించి పెట్టింది. రెండు దేశాల ప్రజల మధ్య వైషమ్యాలు తొలగిపోయి స్నేహ సంబంధాలు పటిష్టమయ్యాయి

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com